తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

సోమవారం

8 సెప్టెంబర్ 2025



Follow :

# మసాలా కొంటేనే యూరియా

## ఎరువుల వ్యాపారుల నిలువు దోపిడీ

- రైతులపై అనవసర ఎరువులు అంటగడుతున్న వ్యాపారులు
- ఎమ్మెల్యేకు అడ్డంగా దొరికిన ఈ ఎరువుల వ్యాపారి
- తక్షణ చర్యలకు జిల్లా వ్యవసాయ అధికారికి ఆదేశం
- జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత సమస్య



**వికారాబాద్/తాండూరు సెప్టెంబర్ 7 జనం సాక్షి, :** వికారాబాద్ జిల్లాలోని తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బషీరాబాద్ మండలంలో పర్యటన ముగించుకొని తాండూరుకు తిరిగి వస్తుండగా, లక్ష్మీనారాయణపూర్ కూడలి వద్ద ఆగి జాతీయ రహదారి పనులను పరిశీలించారు. అక్కడ ఎరువుల దుకాణం వద్ద నిలబడి ఉన్న రైతులతో మాట్లాడారు. రైతులు ఎరువుల వ్యాపారుల దోపిడీని ఎమ్మెల్యేకు వివరించారు. యూరియా బస్తా కోసం వచ్చిన రైతులపై కాంప్లెక్స్ ఎరువులు (మసాలా బస్తాలు) కొనుగోలు చేయాలని వ్యాపారులు ఒత్తిడి చేస్తున్నారని, లేకపోతే యూరియా విక్రయించడం లేదని ఫిర్యాదు చేశారు.

ఈ విషయంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నంకు ఫోన్ చేసి, "యూరియా కోసం ఇతర ఎరువులను కొనుగోలు చేయమని షరతులు విధించడం ఏమిటి?" అని ప్రశ్నించారు. వెంటనే మండల వ్యవసాయ అధికారిని పంపి విచారణ జరిపించాలని, రైతులకు ఎలాంటి షరతులు లేకుండా యూరియా విక్రయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమస్య ఒక్క లక్ష్మీనారాయణపూర్‌లోనే కాక, జిల్లా వ్యాప్తంగా ఎరువుల దుకాణాలలో కనిపిస్తోంది. యూరియా కొరత కారణంగా రైతులు రోజుల తరబడి వేచి చూస్తున్నారు. అందుబాటులో ఉన్న చోట్లకు వెళ్తున్నా, యూరియా దొరకడం లేదు. కొందరు వ్యాపారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, యూరియాతో పాటు అధిక ధరలకు కాంప్లెక్స్ ఎరువులను అంటగట్టడం ద్వారా రైతులను దోపిడీ చేస్తున్నారు.

మూడు రోజుల క్రితం యాలాల మండల సహకార బ్యాంకు వద్ద యూరియా కొరతపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో ఒక ఎరువుల దుకాణంలో అధిక ధరలకు యూరియా విక్రయించినందుకు వ్యవసాయ అధికారులు నోటీసులు జారీ చేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందుతుండగా, వ్యాపారులు స్వార్థ ప్రయోజనాల కోసం మసాలా బస్తాలను కొనమని ఒత్తిడి చేయడం వివాదాస్పదంగా మారింది.






## కొనసాగుతున్న మెట్రో భూసేకరణ

### 550 మంది బాధితులకు రూ. 433 కోట్ల పరిహారం

**సిటీ బ్యూరో, సెప్టెంబర్ 7 జనం సాక్షి, :** హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ మెట్రో ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియ 62 శాతం మాత్రమే పూర్తయింది. ఇప్పటివరకు 550 ఆస్తుల బాధితులకు రూ. 433 కోట్ల నష్టపరిహారం చెల్లించారు. మిగిలిన ఆస్తుల సేకరణ పూర్తి కాకపోతే నిర్మాణ పనులు వేగవంతం కావడం కష్టమని అధికారులు తెలిపారు. 7.5 కిలోమీటర్ల మేర కారిడార్‌లో ఆస్తుల స్వాధీనం, కూల్చివేతలు, రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ, భూ సామర్థ్యం, మట్టి పరీక్షలు, అలైన్‌మెంట్, సున్నితమైన కట్టడాల పరిరక్షణలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం మరియు హై ప్రెసిషన్ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టంవంటి అధునాతన డిజిటల్ టెక్నాలజీలతో సర్వే, మ్యాపింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. సేకరించిన ప్రాంతాల్లో మైల్‌స్టోన్లు ఏర్పాటు చేస్తున్నారు. అయితే, మిగిలిన ఆస్తుల సేకరణ పూర్తి కాకపోతే పనులు వేగవంతం కావడం కష్టమని, కేంద్రం నుంచి తదుపరి ఫేజ్‌లకు సరైన మద్దతు లభించడం లేదని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.

## బడుగు బలహీన ఆటడుగు వర్గాల ఆపద్బాంధవుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్





**ఘట్కేసర్ సెప్టెంబర్, 06 (జనం సాక్షి):** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి చైతన్యవంతం చేసేందుకు 230వ వారం నిత్య పూలమాల కార్యక్రమం ఘట్కేసర్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గోపు బాల్‌రాజ్ యాదవ్ (అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

బాల్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ, "1891 ఏప్రిల్ 14న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మించకపోతే భారతదేశం ఈ రోజు స్వేచ్ఛ, సమానత్వం లేని అసమానతలతో నిండిన దేశంగా ఉండేది. అస్పృశ్యత, కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలను ఎదిరించి, చదువుకుని, అణగారిన వర్గాల కోసం అవిశ్రాంతంగా పోరాడిన ఆయన ఒక కారణ జన్ముడు. ఆయన భారత రాజ్యాంగంలో ప్రపంచ రాజ్యాంగాల నుండి ఉత్తమమైన అంశాలను సేకరించి, సమానత్వం, స్వాతంత్ర్యం, భాయి భావాన్ని పొందుపరిచారు," అని అన్నారు. అంబేద్కర్ భారత ప్రజలకు చివరిగా ఇచ్చిన సందేశాన్ని గుర్తు చేస్తూ, "నేను ఈ చైతన్య రథాన్ని ఇక్కడి వరకు తీసుకొచ్చాను, మీరు దీన్ని ముందుకు తీసుకెళ్లండి, వెనక్కి కాదు," అని ఆయన చెప్పినట్లు బాల్‌రాజ్ యాదవ్ పేర్కొన్నారు. యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, అవకాశాల కొరతను సాకుగా చేసుకోకుండా సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రబుద్ధ భారత్ సభ్యులు ఈ చైతన్య రథాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మీసాల అరుణ్ కుమార్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. హాజరైన అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో మేకల దాసు (అంబేద్కర్ సంఘం), ఎం. సంజీవ్ (అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం, ఘట్కేసర్ మండలం), జి. పరమేష్, ఎన్. సదానంద్, ఆదిమూలం శ్రీనివాస్, కే. నర్సింగ్ రావు, బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఇడబ్ల్యూఎస్ కాలనీ), కడప రవి, జి. అంజయ్య, టి. శ్రీరామ్, ఎస్. కృష్ణం రాజు, ఈ. విష్ణు, జి. ప్రవీణ్, అఖిల్, లలిత్ పాల్గొన్నారు.

## గిరిగేట్‌పల్లిలో సంపూర్ణ మద్యపాన నిషేధం

- మద్యం విక్రయిస్తే 5 లక్షల జరిమానా
- మద్యం సీసాలను ధ్వంసం చేసిన మహిళలు



➤ మెయిన్‌లో..

## చావులో వీడని బంధం

### రాస్నంలో దంపతుల ఆత్మహత్య

- కుటుంబ కలహాలే ఆత్మహత్య కారణమా!
- దంపతుల ఆత్మహత్యపై దర్యాప్తు చేస్తున్న యాలాల పోలీసులు



➤ మెయిన్‌లో..

## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి ఘనంగా వీడ్కోలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 7(జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొన్న గణపయ్యకు 9 నవరాత్రులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం పెద్ద లడ్డూను వేలంపాట నిర్వహించగా కొట్టంల నరసింహ 40 వేల రూపాయలకు, చిన్న లడ్డు ఆసన్న గారి భాష 17 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కొట్టంల మహేందర్, శ్రీకర్, సాయి, చింటూ, సతీష్, బన్నీ, శ్రీనివాస్, శంకర్, ఆంజనేయులు, ప్రవీణ్, రాకేష్, మహేష్, పాల్గొన్నారు.

## లదుద్యాల మండల కేంద్రంలోనే ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలి

- ప్లకార్డులతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ,నిరసన.



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** దుద్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాలయాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ వీధుల గుండా ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వ కార్యాలయాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేయకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ గౌడ్,బసిరెడ్డి,హైమాద్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విజేతలను అభినందించిన ఎమ్మెల్యే

**మల్కాజిగిరి,సెప్టెంబర్7(జనంసాక్షి):** ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గత నెల 31న బెంగళూరులో నిర్వహించిన సౌత్ ఇండియా జోనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో అండర్-18 విభాగంలో మెడల్స్ సాధించిన మల్కాజిగిరి చిన్నారులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన చిన్నారులను అభినందించారు. చిన్నారులు సాధించిన మెడల్స్, ప్రశంసా పత్రాలను పరిశీలించారు. గోల్డ్ మెడల్స్ విజేత సహస్ర, అభిలాష్, సిల్వర్ మెడల్స్ విజేతలు రిషిత, రితీష్, అద్విత్, వైష్ణవి, శ్రీనిక, శ్రీనికేత్, దిశ,తన్వి బ్రాంచ్ మెడల్స్ విజేతలు దక్ష్ ,నక్ష్, ఆశిష్ లను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కరాటే వంటి ఆత్మ రక్షణ కళలు పిల్లల్లో నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి, విజయాల వెనుక నిలబడి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను మరియు కోచ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ శివ, బిఆర్ఎస్ నాయకులు భాగ్యనందరావు తదితరులు పాల్గొన్నారు.



# అనాజ్‌పూర్ సీలింగ్ రైతుల దీక్షలు ముగింపు

**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్పెట్ మండల పరిధిలోని అనాజ్‌పూర్ గ్రామంలో సీలింగ్ రైతులు గత వారం నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహ ఆదివారం సందర్శించి ముగింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టా పాసుబుక్కులు రైతుల చేతికి వచ్చేంతవరకు పోరాటం దపదపాలుగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అనాజ్‌పూర్ రైతుల సత్తా ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. గత ఆరు నెలలుగా రైతులు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తూనే ఉన్నా, గ్రామంలో ఉన్న ఏ నాయకుడు మద్దతు తెలపలేదని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో రైతులు స్వతంత్రంగా పోటీ చేయడం లేదా ఎన్నికలను బహిష్కరించడం కూడా



పరిశీలనలో ఉందని తెలిపారు. స్థానిక ఎన్నికల లోపు రైతుల సమస్యలను పరిష్కరించకపోతే అధికార పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు కట్ట పాసుబుక్కులు జారీ చేయాలని, రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాల లబ్ధి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బిక్షపతి, కావలి రాములు, అరకలి మహేష్, ఇంజమూర్ రవి, అనకాపల్లి మహేష్, శ్రీను, కావలి మల్లేష్, బాటని బాలరాజ్, సిపిఎం మండల నాయకులు వర్కల ముత్యాలు, కావలి జంబాటని జంగయ్య, ఎస్. లింగస్వామి పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణనాథుని ఊరేగింపు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 07(జనంసాక్షి):** కూకట్‌పల్లి డివిజన్ దీనబంధు కాలనీలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గణనాథుని ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అలంకరించిన గణనాథుడి విగ్రహాన్ని భక్తులు మంగళ వాద్యాలు, భక్తి గీతాల నడుమ ఊరేగించారు. బ్యాండ్ బజాలు, నృత్యాలతో ఊరేగింపు మార్గమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంలో మొదటి లడ్డూ 1,05,000 రూపాయలకు రాజు దంపతులు కైవసం చేసుకోగా, రెండవ లడ్డూ 76,000 రూపాయలకు శ్రీనివాస్ రావు దంపతులు దక్కించుకున్నారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత రంగు రంగుల దీపాలతో, పూలదండలతో వేదికను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. స్థానికులు పెద్దఎత్తున హారతులు సమర్పిస్తూ, 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో కాలనీలో ఐకమత్యం, అభివృద్ధి, శాంతి సౌభ్రాతృత్వాలు మరింత పెరుగుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నాగేష్, రవి, రాజయ్య, బలరాం, రాంచేందర్ రావు,రాజు, తేజ, రోహిత్, సాయి తేజ, వర్షిత్, కార్తీక్, కౌశిక్, అమృత, చంద్రకళ, సారిక,రజిత, సంగీత, గిరిజ, పాల్గొన్నారు.



# హుస్సేన్ సాగర్ పైన రావి నారాయణ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారీ, ముత్యాల యాదిరెడ్డి

**అబ్దుల్లాపూర్మెట్, సెప్టెంబర్ 7(జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా ఆర్ ఎన్ ఆర్ ఫేజ్ 2 సిపిఐ పార్టీ కార్యాలయంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కామ్రేడ్ అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన నివాళి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అందోజు రవీంద్ర చారీ మరియు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి లు హాజరై రావి నారాయణ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అందోజు రవీంద్ర చారీ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో నలిగిపోతు చిత్రహింసలకు గురవుతున్న తెలంగాణ ప్రజలని నిజాం పాలనా నుండి విముక్తి చేయటం కొరకు ఆంధ్ర మహాసభను ఏర్పాటు చేసి దానికి అధ్యక్షునిగా రవి నారాయణ రెడ్డి రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించి నిజాంని తెలంగాణ ప్రాంతం నుండి పారిపోయేలా చేయటంలో రావి నారాయణ రెడ్డి పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా తెలంగాణలో నిజాం ప్రభుత్వం నుండి మూడు వేలకు పైగా గ్రామాలని విముక్తి చేసిన ఘనత సాయుధ పోరాటాదే అని అలాగే పది లక్షల ఎకరాలకి పైగా భూములను పంచిన ఘనత కూడా సాయుధ పోరాటానిదే అని కొనియాడారు. నల్లగొండ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేసి మాజీ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కన్నా ఎక్కువ ఓట్ల మెజార్టీ సాధించిన రావి నారాయణ రెడ్డి చేతుల మీదుగానే నాటి పార్లమెంటు ని ప్రారంభించటం తెలుగు ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టులందరికీ కూడా గర్వకారణమని అన్నారు. ఆయనకి సముచిత గౌరవం ఇస్తూ రావి నారాయణరెడ్డి పేరు మీద రెండు కాలనీలు ఏర్పాటు చేసి ఇప్పుడు మూడో భూ పోరాటానికి కూడా ఆయనే పేరే పేట్టుకోవటం జరిగింది అని అన్నారు. యువతకి రాజకీయాల్లో అవకాశాలు ఇవ్వటం కోసం స్వచ్ఛందంగా రాజకీయాల నుండి విరమణ తీసుకుని అందరికి ఆదర్శంగ నిలిచారాని అన్నారు. ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ రావినారాయణ రెడ్డి పోరాటం మరియు ఆయన గొప్పతనం గురించి నేటి యువత తెలుసుకోవటం కొరకు పాఠ్యపుస్తకాల్లో ఆయన జీవిత చరిత్రను చేర్చాలని అలాగే హుస్సేన్ సాగర్ పైన ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు వచ్చే ఏడాది ఆయన వర్ధంతి నాటికి రావి నారాయణరెడ్డి చౌరస్తాలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల్ సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా,సిపిఐ పార్టీ నాయకులు కాటి అరుణ,వట్టి నవనీత,దాసరి ప్రసాద్, యేశాలి నర్సింహా, పొన్నాల యాదగిరి,సైదులు ముదిరాజ్,పేరాల గోపి, సుధాకర్,గడ్డం నరసింహ, నన్నే సాబ్,దేవమ్మ, ఆవుల యాదగిరి, రాఘవేంద్ర, వీరేష్,వినోద్ నాయక్, ప్రియా,అన్నపూర్ణ, రవళి, సైదులు, శ్రీధర్ పాల్గొన్నారు.



# ఎస్టీ జాబ్ రిజర్వేషన్ తీసివేస్తే ఊరుకునేది లేదు

- సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలువుగా ప్రకటించాలి
- సేవాలాల్ గురించి పాఠ్యపుస్తకాలలో చేర్పించాలి

**తాండూరు సెప్టెంబర్ 7(జనంసాక్షి):** పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో ఆదివారం గోరు బంజారుల మహభోగ్ కార్యక్రమాన్నీ లంబాడీలు ఘనంగా జరుపుకున్నారు. లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో నుంచి లంబాడీలను తొలగిస్తే సహించేది లేదన్నారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాలలో సేవాలాల్ చరిత్రను చేర్చాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ పిలుపునిచ్చారు. అదేవిధంగా శ్రావణ మాసంలో 30 రోజులు గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ ,భవాని మాత భోగ్ పూజ చేసి ఆదివారం నియోజక వర్గం లోని గిరిజనుల కుటుంబాలతో,మహా భోగ్ పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమం వినాయక కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



వర్త్య విఠల్ నాయక్,గోర్ సిక్వాడి తెలంగాణ కట్మలో, వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రాథోడ్ దీపక్ నాయక్, కార్భరి పరశురామ్, గోర్ సేన డివిజన్ కోఆర్డినేటర్ రాందాస్ నాయక్, గోర్ శిక్వాడి శోభతి రాథోడ్ అనిల్,గోపాల్, చందర్, గోపాల్ టీచర్,సంతోష్, హీరసింగ్,చందర్, పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజలు

కాలనీ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు



**బోడుప్పల్ సెప్టెంబర్ 7(జనంసాక్షి):** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం చెంగిచెర్ల ఎమ్ఎల్ఆర్ కాలనీ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో,కన్నుల పండుగగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఆఖరి ఘట్టమైన నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించారు, అనంతరం గణపతి లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డు దక్కించుకున్న భక్తులకు వినాయక లడ్డును అందించారు. లడ్డు దక్కించుకున్న వారు... పిల్లి అనూష శ్రీకాంత్ 4,86,000 కు లడ్డున కైవసం చేసుకున్నారు. అలాగే ఈ సంవత్సరం గణపతి ఉత్సవాలకు పెద్ద, చిన్న విగ్రహం దాత... వినాయక చవితి రోజు ప్రసాదం దాత మూల రాధిక క్రాంతి కుమార్ రెడ్డి 5 లెఫ్ట్, స్వామివారికి నిమర్జనం రోజు డీజే స్పాన్సర్ ఇస్లావత్



దుర్గా మాధవరావు 9 లెఫ్ట్. కేతిరెడ్డి స్వర్ణలత శశిధర్ రెడ్డి పట్టు వస్త్రము 38,000 దక్కించుకున్నారు. బొబ్బల రజిత శ్రీనివాస్ రెడ్డి 52వేలకు గణనాథుని హుండి దక్కించుకున్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వరుని సకల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆ గణనాధున్ని వేడుకున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కేతిరెడ్డి శశిధర్ రెడ్డి కన్వీనర్, దేవరాజ్, కో కన్వీనర్, విజయేందర్ రెడ్డి, అనంతరెడ్డి ట్రెజరర్, అలగింజీ కిషోర్ నాయుడు, బొబ్బల శ్రీనివాసరెడ్డి, మూల క్రాంతి రెడ్డి, దుర్గాప్రసాద్, యజ్ఞ దత్తు, నవీన్, రామ్ కుమార్, సతీష్ కుమార్, శివారెడ్డి, ఉపేందర్, విజయ్, రాజారెడ్డి, రాములు, రాజు యాదవ్, అమరేందర్ రెడ్డి, వివిధ కాలనీలా అసోసియేషన్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతం... సైబరాబాద్ సిపి






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఎంతో వైభవంగా ప్రారంభమై అంతే ప్రశాంతంగా ముగియడం హర్షనీయమని సైబరాబాద్ పోలీస్ బాస్ అవినాష్ మహంతి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 27న ప్రారంభమైన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగిసాయని, వేల సంఖ్యలో గణేషులు గంగమ్మ ఒడికి తరలి వెళ్లిన నేపథ్యంలో అత్యంత ప్రశాంతంగా ఘట్టాన్ని ముగియడం పోలీసుల నిబద్ధతతో కూడిన విధ్యుక్త ధర్మానికి నిదర్శనంగా అభిమానించారు. ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు, అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారులు గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మాణాత్మక ప్రణాళికతో ముందుకు సాగడం ద్వారా కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది అన్నారు. ఈ ఏడాది సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 88 వేల 182 విగ్రహాలను నిమజ్జనం చేయడం జరిగిందని, మాదాపూర్ జోన్ పరిధిలో 16 వేల 309 విగ్రహాలు, బాలానగర్ జోన్ పరిధిలో అత్యధికంగా 26 వేల 542 విగ్రహాలను, 23 వేల 952 విగ్రహాలను మేడ్చల్ జోన్ పరిధిలో నిమజ్జనం చేయగా 18 వేల 308 విగ్రహాలను రాజేంద్రనగర్ జోన్ పరిధిలో, 3 వేల 71 విగ్రహాలను శంషాబాద్ జోన్ పరిధిలో నిమజ్జనం చేయడం జరిగిందని సిపి తెలిపారు. దాదాపు 490 వినాయక ప్రతిమలను హుస్సేన్ సాగర్ కు తరలించగా మొత్తం విగ్రహాలలో సుమారు 28 వేల విగ్రహాలు మూడు ఫీట్లు అంతకంటే ఎక్కువగా ఉండడం జరిగిందని సిపి తెలిపారు. మొత్తం 33 పెద్ద చెరువులు, కుంటలలో ఈ గణేష్ నిమజ్జన కార్యక్రమం కొనసాగిందని 20 చెరువులు రంగారెడ్డి జిల్లా పరిధిలోకి రాగా, 12 చెరువులు మేడ్చల్ పరిధి మరియు ఒక చెరువు సంగారెడ్డి జిల్లా పరిధిలోకి వస్తుందన్నారు. ఎంతో అనుభవజ్ఞులైన పోలీసు అధికారులను వినాయక నిమజ్జన కార్యక్రమానికి కేటాయించడం జరిగిందని మొత్తం 5785 పోలీస్ అధికారులు, షీ టీమ్స్ బందోబస్తు కార్యక్రమంలో పాల్గొనగా 65 మొబైల్ క్రేన్లను గణేష్ విగ్రహాల నిమజ్జనానికి వినియోగించడం జరిగిందన్నారు. ఈ గణేష్ నిమజ్జనం కార్యక్రమం మొత్తం సిసి టివి ల పర్యవేక్షణలో కొనసాగిందని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసినందుకు సైబరాబాద్ పోలీస్ అధికారులు, టిజిఎస్పిడిసిఎల్, ఆర్అండ్‌బి, ట్రాన్స్కో, ట్రాన్స్పోర్ట్, ఇరిగేషన్, ఫైర్ సర్వీసెస్, వైద్య ఆరోగ్యశాఖ , ఇతర విభాగాల అధికారులకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# సమస్యలను పరిష్కరించాలి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్7 (జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సెక్రటేరియట్, శ్రీరామ్ నగర్ కాలనీలో ఛిద్రమైన రోడ్లు తాత్కాలిక మరమ్మతులు చేయాలని ది సిటిజన్ కౌన్సిల్ సభ్యులు కోరారు. ఈ అధ్వాన రోడ్లతో పాదచారులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందితో ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోయారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో దుర్గంధ భరితంగా ఎక్కడి చెత్త అక్కడే ఉండి, తొలగించకపోవడం తోనే దోమల వ్యాప్తి చెందుతూ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని అధికారులు చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## కనక మామిడి దత్తాత్రేయ

# గణపతి నవరాత్రి ఉత్సవాలు

- గత 9 సంవత్సరాలుగా వేలంపాటలో వినాయకుని లడ్డు దక్కించుకున్న ఎన్ఎన్‌సి బ్రదర్స్
- గణపతి లడ్డు ప్రసాదం 5 లక్షలు



**మొయినాబాద్ సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో దత్తాత్రేయ ఆలయం దగ్గర గణపతి నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా శనివారం సాయంత్రం జరిగింది, దత్తాత్రేయ ఆలయ గణపతి లడ్డు కనకమామిడి గ్రామానికి చెందిన నదురుల చాకలి సత్తయ్య, సంతోష, కుమారులు ఎన్ఎన్‌సి బ్రదర్స్ గత 9 సంవత్సరాలుగా వేలంపాటలో హొరా హొరీగా పోటీ పడుతూ వినాయకుని లడ్డూని 5 లక్షల రూపాయలకి ఎన్ఎన్‌సి బ్రదర్స్ కైవాసం చేసుకుంటున్నారు, పంచలింగాలు చిన్న నరసింహారెడ్డి కుమారులు సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వేలం పాటలో వినాయకుని లడ్డు ప్రసాదంని 1 లక్ష 50 వేల రూపాయలకు దక్కించుకున్నారు, గణేష్ మండపం నిర్వాహకులు ఎన్ఎన్‌సి బ్రదర్స్ కి శాలువాతో సన్మానం చేశారు, వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో కనకమామిడి గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# మినరల్స్ కంపెనీలో పనిచేస్తున్న ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ మృతి



**తలకొండపల్లి సెప్టెంబర్ 07(జనంసాక్షి):** మండల సమీపంలోని శ్రీ వెంకటేశ్వర మినరల్స్ కంపెనీలో పనిచేస్తున్న ఆపరేటర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.తలకొండపల్లి ఎస్సై ఎ.శ్రీకాంత్ కథనం ప్రకారం..తలకొండపల్లి గ్రామానికి చెందిన బాషామోని మహేష్ (25) గత 4సంవత్సరాల నుండి శ్రీ వెంకటేశ్వర మినరల్స్ కంపెనీలో ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు.ఆదివారం కూడా యధావిధిగా విధుల్లో ఉండగా ఒక లారీ లో పౌడర్,ను లోడ్ చేసి తిరిగి వెనకకు వచ్చే క్రమంలో లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా ఎలాంటి జాగ్రత్తలు పాటించ కుండా లారీని ముందుకు తీయగా ప్రమాదవశాత్తు ఫోర్క్ లిఫ్ట్ క్రింద మహేష్ పడిపోగా తలకు బలమైన రక్త గాయం అవడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.నిర్లక్ష్యంగా లారీ నడిపిన వెంకటేశ్వర్,పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం
- ఎంపీడీవో వెంకన్ గౌడ్




**బొంరాస్ పేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీటీసీ,జడ్పీటీసీ ముసాయిదా ఓటరు లిస్టు, పోలింగ్ స్టేషన్లో జాబితాపై ప్రత్యేక సమావేశం సోమవారం ఉదయం 11: 30 గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో వెంకన్ గౌడ్ తెలిపారు. కాబట్టి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్షులు కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 07(జనంసాక్షి):** సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చి దిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని లయన్స్ క్లబ్ 320 బి డిస్టిక్ గవర్నర్ లయన్ సెల్వ సాయిరాం రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ సభ్యులుగా ఉన్న 25 మంది ఉపాధ్యాయులను లయన్స్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి మెమెంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. లయన్ దీపక్ బట్టాచార్య మాట్లాడుతూ గురువుల స్థానం ఎప్పుడు దేవుడి కంటే మొదటి స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. డిస్టిక్ కౌన్సిల్ లయన్ వినోద్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ యూత్ అసోసియేషన్ వినాయక నిమర్జనంలి

- వేలంపాటలో 2,70,000 పలికిన లడ్డు

**మొయినాబాద్ సెప్టెంబర్ 07(జనంసాక్షి):** ఘనంగా హనుమాన్ యూత్ అసోసియేషన్ వినాయక నిమర్జనం నిర్వహించారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్‌లో గల హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని నిమజ్జన కార్యక్రమాన్ని చిన్నలు పెద్దలు మహిళలు భక్తులు పాల్గొని అంగరంగ వైభవంగా జరిపారు. వినాయకుని లడ్డు వేలంపాటలో 2,70,000 లకు హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు కైవాసం చేసుకున్నారు. ఉత్సవంలో నాయకులు, చిన్నలు, పెద్దలు, మహిళలు అందరు కలిసి వైభవంగా నిర్వహించారు.



# విద్యార్థి జీవితాన్ని సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయులే

**– గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం**

**మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల వసతిగృహం ప్రిన్సిపల్ మెగావత్ నరేష్**



**తాండూరు సెప్టెంబర్ 7(జనంసాక్షి):** విద్యార్థి జీవితాన్ని సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయులే నని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల వసతిగృహం ప్రిన్సిపల్ మెగావత్ నరేష్ పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే వసతిగృహంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల వసతి గృహం ప్రిన్సిపల్ మెగావత్ నరేష్ మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ ను గౌరవించి వారి జన్మధినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే నని, అందరికీ మార్గదర్శకులు గురువులు అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే మొదలవు తుందన్నారు. సమాజానికి ఉపయోగపడే విదంగా విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయులని తెలిపారు .గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఉందన్నారు. సమాజ నిర్మాతలు, మార్గదర్శకులు ఉపాధ్యాయులు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులే నని వేల్లడించారు. గురువు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థులు క్రమశిక్షణ తో ఎలా మెలగాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.టి.పి సురేష్, డిడబ్ల్యు కృష్ణ,ఉపాధ్యాయులు ఉస్మాన్, రాజిరెడ్డి, మహేష్, రాఘవేందర్, ఫర్జానా, ప్రేమ స్వరూప,స్వప్న, సంధ్య పిడి. రామయ్య ,తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకై మెడికల్ క్యాంప్

- ఈ నెల 13న ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- జర్నలిస్టులు,కుటుంబ సభ్యులు ఉచిత మెడికల్ క్యాంప్,ను సద్వినియోగం చేసుకోవాలి
- ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి సెప్టెంబర్ 07(జనంసాక్షి):** ఐక్యత పౌండేషన్ సహకారంతో వన్ మోడీ హబ్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 13న కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్,తలకొండపల్లి,కడ్తాల్,మాడ్గుల,మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు,వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం జనంసాక్షి మీడియాతో మాట్లాడుతూ వివరాలు తెలిపారు. ఆమనగల్ పట్టణంలో ఉన్న ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించనున్న ఈ శిబిరంలో జర్నలిస్టులు జబ్బుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తల కొరకు వన్ మోడీ హబ్ వారి సహకారంతో గుండె, కిడ్నీ,ఊపిరితిత్తులకు సంబంధించిన పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని నాలుగు మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ నెల 14న కల్వకుర్తి పట్టణ కేంద్రంలో వన్ మోడీ హబ్ సహకారంతో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు

**– ఉపాధ్యాయులకు ఘనంగా సత్కారం**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని లైన్స్ క్లబ్ 320 బి డిస్టిక్ గవర్నర్ లైన్ సెల్వ సాయిరాం ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది ఉపాధ్యాయులను సత్కరించి మెమొంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని అన్నారు .ప్రస్తుత కాలంలో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. లయన్ దీపక్ బట్టాచార్య మాట్లాడుతూ గురువుల స్థానం ఎప్పుడు దేవుడి కంటే మొదటి స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. డిస్టిక్ కౌన్సిల్ లయన్ వినోద్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరతకు భారతీయ జనతా పార్టీయే కారణం

- రాష్ట్రాలకు సరిపడా యూరియా కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత
- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేమారెడ్డి

**మోమిన్ పేట సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రైతులకు యూరియా సరఫరా చేయకపోవడంలో భారతీయ జనతా పార్టీయే కారణమని రాష్ట్రాలకు సరిపడా యూరియా తరపున చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి ఆరోపించారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు ఉన్నందున రేవంత్ రెడ్డి పై కక్షగట్టి సక్రమంగా చదవడం చేయకుండా రైతులను అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పేరు బద్నాం చేస్తున్నారని ఆయన ఆరోపించారు భారతదేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా యూరియా కొలత లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు ఏర్పడుతుందని ఆయన ప్రశ్నించారు రైతులపై నిజమైన ప్రేమ ఉంటే రైతులకు సరిపడా యూరియా డిఏపి వంటి రసాయన ఎరువులు వెంటనే సరిపడా చేయాలని ఆయన సూచించారు లేని పక్షంలో



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# చేయూత పింఛన్ దారులు - చలో కలెక్టరేట్

- నేడు కలెక్టరేట్లలో పింఛన్ ధర్నాల – ప్రజావాణి.!!.
- కాంగ్రెస్ ప్రభుత్వమా.. పింఛన్ పెంపు హామీ నిలబెట్టుకో
- పంగ ప్రణయ్ కుమార్ మాదిగ





**ఘట్కేసర్, సెప్టెంబర్, 7 (జనంసాక్షి) :** మేడ్చెల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో ఎం ఆర్ పి ఎస్, వి హెచ్ పి ఎస్ సంఘాల ఆద్వార్యంలో పింఛన్ దారుల పింఛన్ పెంపుకొరకు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం వి హెచ్ పి ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మొక్క ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్ ఆర్ పి ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఉన్నదాంట్లో రెట్టింపు చేస్తామని మాటమణిపెస్టో/ హామీ పత్రము ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల, వితంతువుల, వికలాంగుల పింఛన్ల పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని, ప్రభుత్వం కాలయాపన చేస్తు పింఛన్ దారుల డబ్బులతో పరిపాలన కొనసాగుతుందని, చేయూత పెన్షన్ దారుల ఆగ్రహానికి గురికాకముందే వృద్ధులకు 4000 రూపాయలు, వితంతులకు 4000 రూపాయలు, గీత కార్మికులకు బిడి కార్మికులకు, 4000 రూపాయలు, వికలాంగులకు 6000 చెల్లించి 21 నెలల బకాయిని కూడా వెంటనే మంజూరు చేసి వృద్ధుల, వితంతువుల వికలాంగుల అభిమానాన్ని చూడగలగాలని, అందుకుగాను వికలాంగులు వృద్ధులు వితంతువులు ఆసరా పింఛన్ దారుల ఆధ్వర్యంలో వేలాది మందితో ఈ నెల సెప్టెంబర్, 8 న చలో జిల్లా కలెక్టరేట్తో మహాధర్నా పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. ఈ ధర్నా కార్యక్రమంలో ఘట్కేసర్ నుండి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అధిక సాంఖ్యలో కలెక్టర్ కార్యాలయానికి తరలిరావాలని మీడియా ముఖంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులూ మండల ఇంచార్జ్ ఏనూతుల నగేష్ మాదిగ, ఘట్కేసర్ మండల ఎమ్ ఆర్ పి ఎస్ అధ్యక్షులు గుండె ఉపేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జమ్మిగారి గణేష్ మాదిగ , ఉపాధ్యక్షుడు ఆడెపు మహేందర్ , ప్రేమ్ , నరేష్ , వికలాంగుల నాయకుల అంజయ్య మాదిగ, రాగం పద్మ, బిక్షపతి, మండవ పద్మ , మీసాల లక్ష్మి, దాసరి విజయ, మొక్క దివ్య, దుర్గం రాములు,ధనలక్ష్మి, కుల్పుల సంతోష, కె ఎల్లమ్మ, మాదాంపు పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 82 వేలకు వినాయకుని లడ్డు కైవసం

### చేసుకున్న పండాల దేవేందర్ గౌడ్



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 7(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయిరాం నగర్ కాలనీ, బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో రెండవసారి గణపతిని ప్రతిష్టించి నవరాత్రులు పూర్తి చేసుకున్న గణనాథుని, శోభాయాత్ర ఎంతో వైభవంగా, శాస్త్రోస్తంగా, సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కర్ణగూడ మాజీ ఉపసర్పంచ్ పండాల దేవేందర్ గౌడ్ గత సంవత్సరం లంబోదరుని ఆశీర్వాదంతో 62, వేలు, ప్రస్తుత ఈ సంవత్సరం 82 వేల రూపాయలతో గణనాధుని దీవెనలతో లడ్డును కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పండల దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ వరుసగా రెండోసారి గణనాధుని లడ్డు కైవసం చేసుకోవడం మా అదృష్టమని, సంతోషకరమని, మా ఇంటికి గణనాథుని ఆశీస్సులు, ఎల్లప్పుడు ఉంటాయని భావించారు.

## కాటేదాన్ ప్లాస్టిక్ గోదాంలో అగ్ని ప్రమాదం



**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 7 (జనంసాక్షి):** రం గారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రా మిక వాడలోనే ఓ ప్లాస్టిక్ గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆది వారం మధ్యాహ్నం జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసి పడిన మంటలతో స్థానిక ప్రజలు భయభ్రా ంతులకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ప్లాస్టిక్ గోడౌన్ పూర్తిగా మూసి వేయడంతో అందులో కార్మికులు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. దట్టమైన పొగలు వ్యాపించి మేఘాలు కమ్ముకోవడంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక ఇన్స్పెక్టర్ చంద్ర నాయక్ ప్రమాద ఘటనను పరిశీలించి, అగ్నిమాపక ఎస్సైలు, సిబ్బందితో కలిసి మూడు ఫైర్ ఇంజన్ లతో మంటలను ఆర్పి వేయటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

### హుడా కాలనీలో వైభవంగా

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- హోరా హోరీగా సాగిన లడ్డు వేలం పాట



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం హుడా కాలనీ పరిధి చందానగర్ లో స్వామి వివేకానంద యూత్ క్లబ్ వ్యవస్థాపకులు విష్ణు దత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు 10 రోజులపాటు ఆధ్యంతం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరియగ అత్యంత భక్తి శ్రద్దల నడుమ శనివారం వరకు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు వేలంపాటతో ముగిసి గణనాథుడిని నిమజ్జనానికి సాగనంపడంతో ఈ క్రతువు పరిసమాప్తి అయినట్టయ్యింది. కాగా ఈ మధ్యకాలంలో నూతన ట్రెండ్ గా మారిన రెండు లడ్డుల ఏర్పాటు విధానం ఇక్కడ కూడా అమలు చేస్తూ 10 రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో గణనాథుడి నిమజ్జనాన్ని పురస్కరించుకొని అందులో కీలక ఘట్టమైన లడ్డూ వేలం పాటను ప్రత్యేకంగా నిర్వహించడం అందులో భక్తులు పోటాపోటీగా పాల్గొని దానికి మరింత వన్నె తేవడం విశేషం. అయితే 25 కేజీల ప్రధాన లడ్డు ను 'ఖుషి' సినిమా ఫేమ్ రోజా భారతి 9 లక్షల 99 వేల 999 రూపాయలకు కైవసం చేసుకోగా 5 కేజీలు ఉన్న రెండవ లడ్డు ను ఫార్మర్స్ పార్క్ అధినేత భీమన్న గారి ప్రగతి రెడ్డి 33 వేల 333 రూపాయలకు సొంతం చేసుకోవడం గమనార్హం. భారీ హర్షద్వానాల మధ్య లడ్డూలను దక్కించుకున్న వారిని ఘనంగా సత్కరించి వారికి ఆ లడ్డూలను అందజేయడం గమనార్హం.

## మైనర్ అమ్మాయిపై ఇద్దరు అత్యాచారం కేసు నమోదు

**యాచారం, సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** మైనర్ బాలికపై అత్యాచారానికి చేసిన ఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నంది వనపర్తి గ్రామంలో అత్యాచార సంఘటన వెలుగు చూసింది. ఆదివారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు నందివనపర్తి గ్రామంలో గడల క్రాంతి కుమార్, భాషమౌని క్రాంతి కుమార్ లు దారుణానికి పూనుకున్నారు. శనివారం రాత్రి పది గంటల సమయంలో అదే గ్రామంలోని ఓ మైనర్ బాలికను మాయమాటలతో నమ్మబలికి ఓ రహస్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. ఆదివారం బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణ అనంతరం ఇద్దరిపై కేసు నమోదు చేశామని ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మోమిన్ పేట కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవిపై

### కాంగ్రెస్ పార్టీలో ముసలం

- పోటీల్లో బిసి, ఎస్సీ మైనార్టీ రెడ్డి సామాజిక వర్గాలు

**మోమిన్ పేట సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిపై అంతర్గత సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అధ్యక్షునిగా మన్నే శంకర్ బీసీ వర్గానికి చెందిన వారు కావడంతో ఇటీవల మండల అధ్యక్ష పదవిపై పార్టీ దరఖాస్తులు స్వీకరించింది. ఓసీ మరియు ఎస్సీ బిసి మైనార్టీ రెడ్డి సామాజిక వర్గాల నుంచి చాలామంది ఆశావహులు అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు అధిష్టానం దృష్టికి వెళ్ళింది. ఈ విషయాన్ని స్పీకర్ ప్రసాద్ కుమార్ దృష్టికి సైతం స్థానిక నాయకులు తీసుకెళ్లారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్టీ పరంగా అమలు చేస్తామన్న నేపథ్యంలో పార్టీ రెండు గ్రూపులుగా చీలింది. ఇలాగే గ్రూపులు కొనసాగితే పార్టీకి నష్టం వాటిల్లుతుందని పరిశీలకులు పేర్కొంటున్నారు. గత ఆరేడు సంవత్సరాలుగా అధ్యక్ష పదవిలో కొనసాగుతున్న మన్నే శంకర్ ను తొలగించాలని సీనియర్ నాయకులు సంవత్సర కాలంగా అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ వర్గాలు ఇలాగే ఉంటే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర న్నష్టడం జరిగే అవకాశం ఉంది దీనిపై స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

## నూతన ముదిరాజ్ కమిటీ అధ్యక్షునిగా

## కొత్తపేట రాఘవేందర్



**దోమ సెప్టెంబర్ 07 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు దాదాపు 200 నుంచి 300 మంది ఏర్పాటు చేసిన ఈ సంఘంలో కొత్తపేట రాఘవేందర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్త పేట రాఘవేందర్, ఉపాధ్యక్షులు సవుర్ల జనార్ధన్ , ఉష్నావాద కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సవుర్ల గోపాల్, కార్యదర్శి గుళ్ల రాములు,ఏడ్ల రాములు, కోశాధికారి జీడీ చెన్నయ్య, కార్యవర్గ సభ్యులు పలేపల్లి యాదయ్య,సంపెల్లి చెన్నయ్య, గౌడుగోనిపల్లి యాదయ్య, మడుగు మల్లేష్, (ఫోటో గ్రాఫర్, ), బోయిని కృష్ణయ్య, మోదగల చిన్న నరసింహులు, సోషల్ మీడియా కన్వీనర్ సైదు గారి శివకుమార్, సలహాదారులు కొత్తపేట రామకృష్ణ దనేశ్వర్, గేరిగేంటి కేశవులు, కొత్తపేట ఆనంద్, జీడి శంకరయ్య,సంపల్లి వెంకటయ్య,మోత్కూర్ గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ,ముదిరాజ్ సంఘానికి తాము పనిచేస్తామని అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..పబ్బ శేఖర్

**కాప్రా, సెప్టెంబర్ (జనంసాక్షి) :** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఇంటర్నేషనల్ వైశ్యాపరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ శేఖర్ పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఉప్పల శ్రీనివాస్ ఆదేశాల మేరకు పౌర్ణమి సందర్భంగా ఓమిని హాస్పిటల్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ వైశ్యా ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ పబ్బ చంద్రశేఖర్ గుప్తా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర మహిళా అడ్వైసర్ కలకొండ మణిమాల, కలకొండ రవిప్రకాష్, , పోలా అర్చన, గోలీ సరిత, లలిత, కావ్య, దాక్షాయణి,ఐవీఎఫ్ మహిళా మణులు పాల్గొన్నారు.

